సండ్ర గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి రూరల్ : కొత్తూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెనుబల్లి : భవన్నపాలెంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ప్రచారం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 8 : బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ బుధవారం కొత్తూరులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ సండ్రకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఒగ్గు శ్రీనివాసరెడ్డి, పెద్దరెడ్డి పురుషోత్తం, ఒగ్గు జగ్గారెడ్డి, దేశిరెడ్డి కృష్ణారెడ్డి, భీమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మందపాటి సోమిరెడ్డి, ఐనంపూడి సత్యనారాయణ, జగ్గవరపు వెంకటరెడ్డి, గొర్ల మారి సంజీవరెడ్డి, బాలమర్తి వేణు, కొలికపోగు ప్రసాద్, షేక్ ఖాసీమ్, టెంట్‌హౌస్ రవి, ఐనంపూడి రవి, కొండూరి ప్రతాప్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి, నవంబర్ 8: కారు గుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ : క్రీడాకారులను ఓట్లు అభ్యర్థిస్తున్న జీ.వీ.ఆర్. నాయకులు

తల్లాడ, నవంబర్ 8: బీఆర్ఎస్ తల్లాడ పట్టణ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు వాలీబాల్ క్రీడాకారులను బుధవారం కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్ల వెంకటేశ్వర్లు, తేళ్లూరి రఘు, క్రీడాకారుడు సతీశ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సండ్ర నామినేషన్

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 8 :నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. సత్తుపల్లి హనుమాన్‌నగర్‌లోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నిరాడంబరంగా సండ్ర నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. పూజల అనంతరం ఆయన ప్రచార రథంపై వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి రూరల్, నవంబర్ 8 : జేఎన్‌టీయూ హైదరాబాద్ వారు ప్రకటించిన బీటెక్ రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి బుధవారం తెలిపారు. విద్యార్థులను హెటిరో డ్రగ్స్ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, చీఫ్ కౌన్సిలర్ కేవీ.జవహర్, అధ్యాపకులు అభినందించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రంగారావు భౌతికకాయంవద్ద నివాళి అర్పిస్తున్న సండ్ర

సత్తుపల్లి, నవంబర్ 8 : హైదరాబాద్ ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న నరుకుళ్ల త్రినాథ్ తండ్రి రంగారావు మంగళవారం రాత్రి మృతి చెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన స్వగ్రామమైన దమ్మపేట మండలం నాచారం గ్రామానికి వెళ్లి రంగారావు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు నాయకులు ఉన్నారు.

తల్లాడ, నవంబర్ 8: నారాయణపురం గ్రామానికి చెందిన తల్లపు రెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జీ.వీ.ఆర్, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, పట్టణ యూత్ నాయకుడు గుడిబండ్ల మహేశ్ తదితరులు ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

ఓటు హక్కు వినియోగించుకోవాలి

వేంసూరు, నవంబర్ 8: రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రూరల్ సీఐ హనోక్ అన్నారు. మర్లపాడులో కేంద్ర బలగాలతో బుధవారం ప్రధాన రహదారిపై కవాతు నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సత్తుపల్లి సీఐ మోహన్ రావు, వేంసూరు ఎస్సై వీరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మర్లపాడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, సిబ్బంది

ఆరవరోజు 8 నామినేషన్లు దాఖలు

సత్తుపల్లి, నవంబర్ 8 : నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం ఎనిమిది నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి తెలిపారు. ఆరవరోజు బుధవారం మట్టా రాగమయి (కాంగ్రెస్), ఆకుల పాల్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, కుక్కమూడి బాలప్రసాద్ సకలజనుల పార్టీ, ఇస్నపల్లి రామారావు (స్వతంత్ర), బీరెల్లి లాజర్(స్వతంత్ర), మాచర్ల భారతి(సీపీఐ(ఎం)), కొలికపోగు సర్వేశ్వరరావు (సీపీఐ(ఎం)), మాడుగుల చిన్న కృష్ణయ్య(స్వతంత్ర) నామినేషన్లు దాఖలు చేశారని, ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం 11 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన పేర్కొన్నారు.

నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

సత్తుపల్లి, నవంబర్ 8 : సత్తుపల్లిలో ప్రభుత్వం మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కేబీ.జ్యోత్స్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింగ్ కళాశాలలో 60 సీట్లు ఉండగా ఎంసెట్‌లో అర్హత సాధించిన 38 మంది సీట్లు భర్తీకాగా మరో 22 సీట్లు మిగిలి ఉన్నాయని, ఎంసెట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు https://tsparamed.tsche.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో వైద్యశిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యుడు అవినాశ్

సత్తుపల్లి, నవంబర్ 8 : పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో గంగారం పీహెచ్‌సీ వైద్యులు అవినాశ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ వాసవీ, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, శ్రీనివాస రాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీ నామా పరామర్శ

కల్లూరు, నవంబర్ 8 : ఎంపీ నామా నాగేశ్వరరావు తన వ్యక్తిగత సహాయకుడు జి.నాగరాజు తండ్రి గోపాలం వీరాస్వామి (మాజీ ఆర్మీ) ఇటీవల మృతి చెందారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ఎంపీ నామా హాజరై వీరాస్వామి చిత్రపటం వద్ద నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి, బాణాల వెంకటేశ్వరరావు, రమేశ్, పోలోజు సుధాకరాచారి, నామా సతీశ్, ఉబ్బన ప్రభాకర్, దామాల రాజు, పూర్ణయ్య, పాల్వంచ రమేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, మునిగంటి భార్గవ్ తదితరులు ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

మహిళ మెడలో గొలుసు అపహరణ

సత్తుపల్లి రూరల్, నవంబర్ 8 : మహిళ మెడలో గొలుసు అపహరించిన ఘటన పట్టణంలో బుధవారం చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం గీతమ్స్ కళాశాల రోడ్‌లో నివాసముంటున్న తాళ్లూరి నాగమణి బ్యాంకు పని నిమిత్తం సెంటర్‌కు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మధ్యాహ్నం వెనుక నుంచి ఆమె మెడలో ఉన్న నాలుగు కాసుల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఐ మోహన్‌బాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 8 : పట్టణ సరిహద్దులోని మేడివారిశెట్టివారిపాలెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న వారి వద్ద రూ.1,10,640, మరో వాహనంను తనిఖీ చేయగా రూ.లక్ష నగదు ఉండడంతో ఎస్సై ఖుషకుమార్ వాటిని సీజ్ చేశారు. ఈ నగదుకు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో సత్యనారాయణరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి వరిగడ్డి దగ్ధం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 8 : విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్‌పై ఉన్న వరిగడ్డి బుధవారం దగ్ధమైంది. బాధితుడు పువ్వాళ్ల ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... కాకర్లపల్లిలో ట్రాక్టర్‌పై 110 వరిగడ్డి కట్టలు లోడ్ చేసుకుని వస్తుండగా పొలంలో విద్యుత్ తీగలు గడ్డికి తగలడంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన డ్రైవర్ చుట్టుపక్కల వారి సహాయంతో వరిగడ్డిని కింద పడేశాడు. ఘటనలో సుమారు రూ.15వేలు నష్టం వాటిల్లిందని, ట్రాక్టర్‌కు ఎలాంటి నష్టం కలగలేదని బాధితుడు తెలిపారు.

దగ్ధమవుతున్న వరిగడ్డి

గర్భిణులు, వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు

కల్లూరు, నవంబర్ 8 : పుల్లయ్యబంజరు గ్రామంలో బుధవారం వైద్యుడు నవ్యకాంత్ ఆధ్వర్యంలో గర్భిణులు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన గర్భిణులు, వృద్ధులకు ఆరోగ్య సలహాలు, సూచనలు చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రేవతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.